ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది 19.03.2025 సమయం 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. 2025-26 ఆర్థిక సంవత్సరానికి 3 లక్షల 4 వేల 965 కోట్ల రూపాయల బడ్జెట్ ను ఉప ముఖ్యమంత్రి , ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఈరోజు శాసనసభలో ప్రవేశపెట్టారు.

2. అభివృద్ధి, సంక్షేమ లక్ష్యంగా దీర్ఘకాలిక ప్రయోజనాల సాధనకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క చెప్పారు.

3. దేవాదుల ప్రాజెక్ట్ మొదటి 3 దశలను పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు.

4. రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో 41 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.

**EARLY-TELANGANA BUDGET:**

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి , ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క వచ్చే ఆర్థిక సంవత్సరం 2025-26 కు గాను 3 లక్షల 4 వేల 965 కోట్ల రూపాయల వార్షిక

బడ్జెట్ ను ప్రతిపాదించారు. ఈ మేరకు ఈ ఉదయం శాసనసభలో బడ్జెట్ ప్రవేశ పెట్టారు. ఇందులో 2 లక్షల 26 వేల 982 కోట్ల రూపాయలు రెవెన్యూ వ్యయంగా , ప్రతిపాదించగా 36 వేల 504 కోట్ల రూపాయిలు మూల ధన వ్యయంగా ఆయన పేర్కొన్నారు. స్థూల రాష్ట్ర ఉత్పత్తి GSDP (జీఎస్డీపీ) 16 లక్షల 12 వేల 579 కోట్ల రూపాయలుగా ఉందని , ఇది గత ఏడాదితో పోలిస్తే 10.1 శాతం వృద్ధి రేటును నమోదు చేసిందని వివరించారు. రాష్ట్ర తలసరి ఆదాయం 9.6 శాతం వృద్ధి రేటుతో 3 లక్షల 79 వేల 751 రూపాయలుగా ఉందని , జాతీయ తలసరి ఆదాయం 8.8 శాతం వృద్ధి రేటును చూపుతోందని అన్నారు. సంక్షేమం - అభివృద్ధి సమపాళ్లల్లో , జోడు గుర్రాల తరహాలో సుపరిపాలన రథాన్ని పరుగులు పెట్టిస్తున్నట్లు చెప్పిన ఆర్థిక మంత్రి , రాష్ట్ర దీర్ఘకాలిక అభివృద్ధి లక్ష్యాల సాధనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

**సౌండ్ బైట్ ... విక్రమార్క**

గత పదేళ్ల పాలనలో జరిగిన ఆర్థిక విధ్వంసం నుంచి బయట పడేందుకు దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రాష్ట్రం స్థూల ఆర్థిక విలువలో సేవా రంగం వాటా 66.3 శాతం , పారిశ్రామిక రంగం వాటా 16.4 శాతం , వ్యవసాయం అనుబంధ రంగాల వాటా 17.3 శాతంగా ఉందని వివరించారు. రైతు భరోసా పథకానికి వచ్చే ఏడాది 18 వేల కోట్ల రూపాయలు సహా , వ్యవసాయ రంగానికి 24 వేల 439 కోట్ల రూపాయలు , పశు సంవర్ధక శాఖ రంగానికి 16 వందల 74 కోట్ల రూపాయలు కేటాయించినట్లు మల్లు భట్టి విక్రమార్క తెలిపారు.

పౌర సరఫరాల శాఖకు 5 వేల 734 కోట్ల రూపాయలను కేటాయించారు. విద్యా రంగంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను పటిష్టం చేసేలా, రాష్ట్రంలోని అన్నీ పాఠశాలలకు గ్రీన్ విద్యుత్ ను అందించేందుకు ప్రాధాన్యం ఇస్తామంటూ, విద్యా రంగానికి 23 వేల 108 కోట్ల రూపాయలు కేటాయించినట్లు చెప్పారు.

యువతకు ఉపాధి కల్పనను మెరుగు పరిచేలా , వారిని నిపుణులుగా తీర్చిదిద్దెందుకు ఫ్యూచర్ సిటీ లో 200 ఎకరాల్లో AI సిటీని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. రానున్న రోజుల్లో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో యానిమేషన్ , టూరిజం, హాస్పిటాలిటీ, బ్యాంకింగ్, ఫైనాన్సియల్ సర్వీసెస్, AI లాంటి ఆధునిక టెక్నాలజీ కోర్సులను ప్రారంభించనున్నట్లు ఆర్థిక మంత్రి వివరించారు. నియోజక వర్గానికి ఒకటి చొప్పున 119 డా. BR అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఉపాధికల్పన , కార్మిక రంగానికి 900 కోట్ల రూపాయిలు కేటాయించారు.

(Soundbyte-DyCM-2)

మహిళా స్వయం సహాయక బృందాల ఆధ్వర్యంలో రాష్ట్రంలో మరిన్ని పెట్రోలు బంకులు ఏర్పాటు చేయనున్నట్లు , మండల మహిళా సమాఖ్యల ద్వారా 600 బస్సులను RTC అద్దె కివ్వాలనీ నిర్ణయించినట్టు చెప్పారు. మహిళా సంఘాలకు సౌర్ విద్యుత్ ఉత్పత్తి కోసం లక్ష కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు ఇస్తామంటూ, పంచాయితీ రాజ్ , గ్రామీణాభివృద్ధి శాఖకు 31 వేల 605 కోట్ల రూపాయలు కేటాయించామన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖకు 2 వేల 862 కోట్ల రూపాయలు కేటాయించారు.

షెడ్యూల్డ్ కులాలు, తెగల సంక్షేమానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని , SC వర్గీకరణ కోసం ప్రతిపాదించిన బిల్లుల ఆమోదం అందుకు నిదర్శనమని భట్టి విక్రమార్క అన్నారు.

------------ MSL

**యాడ్ బడ్జెట్**

రాష్ట్ర శాసనమండలిలో బడ్జెట్ ను ఐటి శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు ప్రవేశపెట్టారు.

**దేవాదుల ప్రాజెక్ట్**

దేవాదుల ప్రాజెక్ట్ మొదటి 3 దశలను పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందనీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. ఇందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నట్లు ఆయన తెలిపారు. వరంగల్ జిల్లా , దేవన్నపేటలో పంప్ హౌస్ మోటర్ల స్విచ్ ఆన్ ప్రక్రియను ఆయన నిన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ పంపు హౌస్ లోని ఒక్క పైపు ద్వారా స్టేషన్ ఘనపూర్, పాలకుర్తి, జనగామ, వర్ధన్నపేట నియోజకవర్గాలకు సాగునీరు అందించవచ్చని చెప్పారు.

పిటిసి, వరంగల్

**నిమ్జ్ భూసేకరణ**

సంగారెడ్డి జిల్లాలో నిమ్జ్ ( NIMZ) భూసేకరణ పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు. ఈ ప్రాజెక్టు కోసం ఇప్పటి

వరకు 3 వేల ఎకరాలు సేకరించామని , మరో 15 వందల ఎకరాలు సేకరించవలసి ఉందని చెప్పారు. భూములు ఇచ్చిన వారికి ప్రభుత్వం నింబంధన ల ప్రకారం పరిహారం అందచేస్తుందని చెప్పారు. ఈ అంశంపై ఆయన ఈరోజు సమీక్షించారు.

పీటీసీ....సంగారెడ్డి

**చేనేత**

రాష్ట్రంలోని చేనేత కళాకారులకు కొండా లక్ష్మణ్ బాపూజీ పురస్కారాలు ప్రదానం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్వయించింది. ఇందుకోసం ఆసక్తి గల వారు వచ్చే నెల 5వ తేదీలోగా , జిల్లా చేనేత ,జౌళి శాఖల కార్యాలయాల్లో దరఖాస్తులు అందచేయాలని ఆ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్ ఒక ప్రకటనలో తెలిపారు.

డెస్క్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో శ్రీరామ నవమి సందర్భంగా భద్రాద్రీ శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాటు చేస్తున్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రత్యేకమైన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు.

**సౌండ్ బైట్ ... జితేశ్ వి పాటిల్**

పిటిసి, భద్రాద్రీ కొత్తగూడెం

**హైడ్రా**

హైడ్రా పేరిట అవకతవకలు,అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరించారు. అలాంటి వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేధని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సంస్థ ఏర్పడినప్పటి నుంచి ఇప్పటిదాకా దాదాపు 9 వేల 800 ఫిర్యాదులు అం దాయని, వాటిని ప్రాంతాల వారీగా విభజించి పరిష్కార చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

డెస్క్

వాతావరణం

రాష్ట్ర వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. అనేక ప్రాంతాల్లో 41 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఎండల దృష్ట్యా అవసరమైతే తప్పా బయటకు రావద్దని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. కాగా , పలు జిల్లాల్లో ఈనెల 21 నుంచి 3 రోజుల పాటు ఒక మోస్తారు వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం తెలిపింది. 22వ తేదీన జగిత్యాల , రాజన్న సిరిసిల్ల , భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ, మహబూబాబాద్, జనగామ, సిద్దిపేట జిల్లాల్లో ఉరుములు , మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది.

డెస్క్

**ఆశావర్కర్లు**

తమకు స్థిరమైన వేతనం కల్పించాలని కోరుతూ ఆశా కార్యకర్తలు  ఆసిఫాబాద్ కలెక్టర్ కార్యాలయం  ఎదుట ఈ రోజు ధర్నా నిర్వహించారు.   సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజేందర్  ఈ సందర్భంగా మాట్లాడుతూ , ఆశా కార్యకర్తలకు వేతనంగా నెలకు  18 వేల రూపాయలు   చెల్లించేలా ప్రస్తుత బడ్జెట్ సమావేశాల్లో నిర్ణయం తీసుకోవాలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

పీటీసీ....ఆసిఫాబాద్

...

**పోడు సాగుకు విద్యుత్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పోడు వ్యవసాయానికి నీరు అందించేందుకు  విద్యుత్తు లైన్ ల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను  ఆదేశించారు. విద్యుత్ లైన్ల ఏర్పాటు సాధ్యం కానీ ప్రాంతాలలో బావుల తవ్వి, సౌరశక్తి ప్లాంట్ల ద్వారా నీరు సరఫరా చేయాలని  సూచించారు.

పిటిసి, భద్రాద్రీ కొత్తగూడెం